# 19, 20 తేదీల్లో బీఆర్‌ఏయూ సెట్

అంబేడ్కర్‌విశ్వవిద్యాలయం(ఎచ్చెర్ల), న్యూస్‌టుడే : అంబేడ్కర్‌విశ్వవిద్యాలయం, అనుబంధ పీజీ కళాశాలల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే బీఆర్‌ఏయూ ఎస్‌కేఎల్‌ఎం సెట్‌-18 ను ఈ నెల 19, 20వ తేదీల్లో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వర్సిటీ ఉపకులపతి ఆచార్య డా. కూన రామ్‌జీ అన్నారు. తొలిత ఎనిమిది కేంద్రాల్లో పరీక్ష నిర్వహించాలని నిర్ణయించామని ఏ కేంద్రానికి కనీసం 30 కంటే ఎక్కువ దరఖాస్తులు రాలేదని అందుకు శ్రీకాకుళం రెండు కేంద్రాల్లో మాత్రమే రెండు రోజుల ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని చెప్పారు. సెట్‌కు మొత్తం 750 దరఖస్తులు వచ్చాయన్నారు. దీనిలో జియాలజీ విభాగానికి ఒక్క దరఖాస్తు కూడా రాలేదని అందుకు దానికి పరీక్ష నిర్వహించడం లేదన్నారు. సెట్ ద్వారా పీజీ సీట్లు భర్తీచేశాక మిగిలిపోయిన సీట్లను తక్షణ ప్రవేశాలతో భర్తీ చేస్తామన్నారు. రెండో సారి ప్రవేశ పరీక్ష నిర్వహించి సీట్లు భర్తీచేస్తామని చెప్పారు. విశ్వవిద్యాలయంలో మరింత వేగవంతంగా పారదర్శకంగా పనులు జరిగేందుకు 148 మంది బోధనేతర సిబ్బందిని అంతర్గతంగా బదిలీ చేశామన్నారు.

## మే మూడో వారంలో ఫలితాలు

మే మూడో వారంలో డిగ్రీ తృతీయ సంవత్సర ఫలితాలు విడుదల చేస్తామని వీసీ రామ్‌జీ అన్నారు. రెండు, నాలుగో సెమిస్టర్ ఫలితాలు మే నాలుగో వారంలో ఫలితాలు వెల్లడిస్తామన్నారు. చివరి సంవత్సర విద్యార్థులకు ఐదు , ఆరో సెమిస్టర్లలో ఒక సబ్జెక్ట్ తప్పిపోతే వారికి ఇన్‌స్టెంట్ పరీక్ష నిర్వహిస్తామన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి వర్సిటీ, దాని అనుబంధ డిగ్రీ, పీజీ కళాశాలల్లో తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు అమలుచేయాలన్నారు. బీఈడీ కళాశాల యాజమాన్య సభ్యుల్లో ఉన్న అపోహలు, ఆరోపణలు దృష్ట్యా ఇకపై బీఈడీ కళాశాలల విద్యార్థులకు వర్సిటీ కేంద్రంగానే పరీక్షలు నిర్వహణ, మూల్యాంకనం నిర్వహించే నిర్ణయం తీసుకున్నామన్నారు.



పరీక్షల నిర్వహణ విభాగాన్ని పరిశీలిస్తున్న ఉపకులపతి ఆచార్య డా.కూన రామ్‌జీ